కథ

మా కొలీగ్ మాధవరావు చెప్పిన ప్రకారం యోగాసనాలు వెయ్యటం ప్రారంభించాక నా హెల్త్ బాగా ఇంప్రూవ్ అయ్యింది.

బి.పి....సుగరు...గుండెదడ బాగా కంట్రోల్ అయ్యాయి. ఇదివరకు ఏమాత్రం పనిచేసినా అలసిపోతుండేవాడ్ని. కానీ ఇప్పుడలాక్కాదు. ఎంతపని చేసినా కూడా గంటల తరబడి ఉత్సాహంగా ఉండగలుగుతున్నాను.

నిజంగా ఆరోగ్యానికి యోగా ఎంత మంచిది!

ఒకరోజు యోగా కార్యక్రమంలో ఉండగా. అనగా యోగాసనాలు వేస్తుండగా డాడీ, ఇదుగో నా ప్రోగ్రెస్ రిపోర్టు అంటూ నా దగ్గరికొచ్చాడు మా చింటూగాడు.

"ఇప్పుడెలాగా తర్వాత చూస్తాలే" అన్నాను.


"ఫర్వాలేదులే. నేను చూపిస్తాను చూడు" అంటూనే ప్రోగ్రెస్ కార్డ్‌ని నా కళ్ళముందుంచాడు వాడు.

81.....61.....61.....81.....91....61

కళ్ళజోడు పెట్టుకోకపోవడంవల్ల ఆ ప్రింటెడ్ కార్డ్‌లోని మిగతా అక్షరాలైతే కన్పించలేదుగాని పెన్నుతో పెద్దపెద్దగా వేసిన మార్కులు మాత్రం స్పష్టంగానే కనిపించాయి నాకు.

ఏ సబ్జెక్టులో ఎంతన్నది తెలీక పోయినా, మొత్తానికి వాడి కన్నేసి మార్కులొచ్చినందుకు చాలా సంతోషంగా అనిపించింది నాకు.

ఇదంతా క్లైవరెక్స్ టానిక్ మహిమే.




# తెలివి

కోలపల్లి ఈశ్వర్

టీవీలో అడ్వర్‌టైజ్‌మెంట్ చూసి నూటడెబ్భై అయిదు రూపాయలు పెట్టి ఓ బాటిల్ కొని మా శంరతో తాగించాను. దాని ఫలితమే ఇది.

ఇదివరకు వాడికి ఏ సబ్జెక్టులోనూ ముప్పైకి మించి మార్కులొచ్చేవికావు. అలాంటిదిపుడు అరవైలూ, ఎనభైలూ, తొంభైలూ తెచ్చుకున్నాడంటే అది ఆ టానిక్ మహిమ కాకపోతే ఇంకేమిటి?

నేను టానిక్ బాటిల్ని కొనుక్కొచ్చిన నాడు మా ఆవిడ మాధురి చేసిన హంగామా గుర్తుకొచ్చింది నాకు.

"ఎక్కడైనా టానిక్ వాడితే తెలివి పెరుగుతుందా? మీ తెలివి తెల్లారినట్టే ఉంది. నిష్కారణంగా నూటడెబ్బై రూపాయలు వేస్ట్ చేశారు" అంటూ విరుచుకుపడింది నామీద.

"నూట డెబ్బైకాదు - డెబ్భైఅయిదు" అని సవరించి -

"పంజేయకపోతే టీవీలో అడ్వర్‌టైజ్‌మెంట్ ఎందుకిస్తారలా?" అన్నాను.

"అడ్వర్‌టైజ్‌మెంట్స్‌లో వచ్చేవన్నీ నిజాలేనా? మచ్చలేని తెలుపంటారు. కానీ ఆ సబ్బుతో ఉతికితే మురికే పోదసలు. రోజంతా ఘుమ ఘుమ అంలారు. ఆనీ ఆ పౌడరు రాసుకుంటే కాసేపటికే వాసన పోతుంది. అమ్మకాలు పెంచుకోవడానికి వాళ్ళేవేవో చెబుతారు. అవన్నీ మనం గుడ్డిగా నమ్మేస్తే ఎలా? అయినా కాకపోయినా టానిక్‌తో తెలివి పెరగటం ఏంటండీ బాబూ?" అంటూ కాన్త సుదీర్ఘంగానే సుత్తికొట్టింది.

"సరే కొనేశాక ఇప్పుడేం చేయ గలం? ఈ బాటిల్ ఒక్కటీ వాడి చూద్దాం. ఒకవేళ అదృష్టవశాత్తూ వాడి తెలివి పెరిగినా పెరగచ్చు కదా?" అన్నాను. అంతకన్నా ఏమనాలో తోచక.

అయినా మాధురి శాంతించలేదు.

ఆరోజంతా నేను చేసిన ఆ తెలివి తక్కువ పని గురించి గొణుగుతూనే ఉంది.

ఆరోజంతా రాద్ధాంతం చేసింది గదా! మరిప్పుడేవంటుందో?!

మా టింకూగాడికి ఎక్కువ మార్కు లొచ్చాయన్న ఆనందం కన్నా ఈ ఆనందమే ఎక్కువైపోయింది నాలో.

"సరే. సంతకం మళ్ళీ చేస్తాలే గానీ నువ్వెళ్ళి ఆడుకో" అనేశాను వాడితో.

వాడు ప్రోగ్రెస్ కార్డ్‌తో సహా నా దగ్గర్నుంచి వెళ్ళిపోయాడు.

ఓ పావుగంట తర్వాత నేను ఆసనాలు ముగించి స్నానానికని బాత్‌రూంలో దూరాను.

స్నానంచేసి బయటికొచ్చి నేను బట్టలేసుకుంటుండగా

"డాడీ సంతకం పెట్టు" అంటూ ఓ చేతిలో ప్రోగ్రెస్ కార్డ్‌తోనూ, మరో చేతిలో క్యాప్‌తీసి రెడీగా ఉన్న పెన్నుతోనూ నావద్దరికి మళ్ళీ వచ్చాడు టింకూగాడు.

"నాకళ్ళజోడు ఆ బల్లమీదుంటుంది ఇలా అందుకో" అన్నాను.

వాడొకసారి ఆ బల్లకేసి చూసి "లేదు" అంటూ అడ్డంగా తలాడించి "నాకు స్కూల్‌కి టైమవుతోంది. ముందు సిగ్నేచర్ చేసేయ్ డాడీ" అన్నాడు.

సరే లెమ్మని నేను వాడి చేతుల్లోంచి కార్డూ, పెన్నూ తీసుకుని వాడు చూపించిన చోట సిగ్నేచర్ చేసి వాటిని తిరిగి వాడికిచ్చేశాను.

ఏ సబ్జెక్ట్‌లో ఎంతయితేనేం మొత్తా నికి మార్కులైతే బానే వచ్చాయ్‌గా?!

"వెరీగుడ్. చాలా ఇంప్రూవ్ అయ్యావ్. ఇకనుంచి ఇంకా బాగా చదవాలి" అన్నాను మెచ్చుకోలుగా.

"అలాగే డాడీ" అని బుద్ధిగా తలాడించి మరి కాసేపటికి వాడు స్కూలుకి బయల్దేరి వెళ్ళిపోయాడు.

నేనాఫీసుకు వెళ్ళడానికి ఉద్యుక్తు డవుతుండగా, పక్కింటికి పెత్తనాల కెళ్ళిన మాధురి తిరిగొచ్చింది.

"అప్పుడే రెడీ అయి పోయిందా? క్షణంలో మీ లంచ్‌బాక్స్ రెడీ చేస్తానాగండి" అంటూ కిచెన్‌లోకి దారితీసింది.

అప్పటికే తల దువ్వు కోవడం గట్రా అన్నీ అయి పోవడంతో నేను ఉత్సాహంగా తన వెనకే వెళ్ళాను.

తను లంచ్‌బాక్స్ సర్దు తుంటే "ఆ టానిక్ పనిచెయ్యదూ, పెట్టదూ అంటూ ఆరోజంతా నన్ను నతాయించావ్. మన టింకూగాడు ఇపుడెంత ఇంప్రూవ్ అయ్యాడో చూడు" అన్నాను గర్వంగా.

"ఇంప్రూవ్ అయ్యాడా? ఏంటి ఇంప్రూవ్ అయ్యింది?!!" అంది తను పనాపేసి బుగ్గలు నొక్కుకుంటూ.

"వాడ్ని మెత్తగా తంతారనుకుంటే ఇలా అంటున్నారేంటి?" అంది తనే మళ్ళీ.

"తన్నడం దేనికోయ్? ఇదివరకు ఇరవైలూ, పాతికలూ వచ్చేవి వాడికి. అలాంటిదిప్పుడు అన్ని సబ్జెక్ట్స్‌లోనూ అరవైకి పైగానే వచ్చాయి గదా?! ప్రస్తుతానికి ఫస్ట్‌క్లాస్ లెవల్ కెదిగాడు. ఇంకో బాటిల్ గనక వాడితే డిస్టింక్షన్ లెవల్ కెదుగు తాడు" అన్నాను ఆనందంగా.

"ఏడ్చినట్టే ఉంది. వాడికన్నేసి మార్కు లెక్క డొచ్చాయ్? అన్నీ పదహార్లూ, పద్దెనిమిదులూ, పందొమ్మిదు లూను. నీన్ని ఇంప్రూవ్‌మెంట్ అనరు. మరీ దిగజారి పోవడం అంటారు" అంది చేతులు తిప్పుతూ. Ⓜ

## సుమంత్ స్టైల్

అక్కినేని మనుమడుగా సుమంత్‌కి ఆంధ్రదేశంలో మంచి పేరే ఉంది. అయితే అతగాడు నటించిన సినిమా హిట్ అవ్వక పోయేసరికి కొంచెం డిసప్పాయింట్ అయినమాట వాస్తవమే. ప్రస్తుతం తొలిప్రేమ ఫేం దర్శకుడు దర్శకత్వంలో సుమంత్ యువకుడుగా నటించాడు. సుమంత్ ఒడ్డూ పొడుగు బాగానే ఉన్నాడు కాని కథ ఎంపికలోనే పప్పులో కాలేస్తున్నాడని అంటున్నారు సినీపండితులు. మాస్ట్రన్ హీరోకి కథతో పనేముంది అనుకుంటున్నారు మరి కొంతమంది యువహీరోలు. అయితే సుమంత్ టెక్నిక్కే ప్రాధాన్యతనిస్తాడో... కథాపరంగా నటనకే ప్రాధాన్యతనిస్తాడో వేచి చూడాలి.

అక్కినేని మాత్రం సుమంత్ సినిమా సూపర్ హిట్ చేయాలని విగ్గు తీసేసి మీసాలు పెంచి కొత్తగా కనిపిస్తున్నాడు. చూద్దాం. ఏమవుతుందో.

